తెలుగు డిజిటల్ పత్రిక

T MEDIA

వేద

(టీ మీడియా అనుబంధం)

2026 OCTOBER 24

అక్షరం ఆయుధం, వార్తే మార్గం


1 ఏపీ ఇంటర్ పరీక్షల షెడ్యూల్ 2027 విడుదల!

ఫిబ్రవరి 24 నుంచి వార్షిక పరీక్షలు.. మార్చి 16 వరకు నిర్వహణ



అమరావతి: ఆంధ్రప్రదేశ్‌లో 2027 ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలకు సంబంధించిన తాత్కాలిక షెడ్యూల్ విడుదలైంది. ప్రథమ, ద్వితీయ సంవత్సరాల పరీక్షలు **ఫిబ్రవరి 24 నుంచి మార్చి 16** వరకు నిర్వహించనున్నట్లు ఇంటర్ విద్యా మండలి ప్రకటించింది. ప్రథమ సంవత్సరం పరీక్షలు **ఫిబ్రవరి 24న,** ద్వితీయ సంవత్సరం పరీక్షలు **ఫిబ్రవరి 25**న ప్రారంభం కానున్నాయి. రెగ్యులర్, బ్యాక్‌లాగ్ విద్యార్థులకు ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు పరీక్షలు నిర్వహించనున్నారు.

ఫిబ్రవరి 1 నుంచి ప్రాక్టికల్స్



- జనరల్ కోర్సుల విద్యార్థులకు ఫిబ్రవరి 1 నుంచి 10 వరకు
- ఒకేపనల్ విద్యార్థులకు ఫిబ్రవరి 1 నుంచి 15 వరకు ప్రాక్టికల్స్
- పరీక్షలను రెండు సెషన్లలో నిర్వహించే అవకాశం ఉంది.
- అవసరమైతే ఆదివారాల్లోనూ ప్రాక్టికల్స్ జరగవచ్చు.
- ప్రస్తుతం ప్రకటించిన షెడ్యూల్ తాత్కాలికమైనదని, తుది టైమ్‌టేబుల్ కోసం అధికారక ప్రకటనలను పరిశీలించాలి.

2 పదో తరగతి పరీక్షల ఫీజు చెల్లింపులు ప్రారంభం!

నవంబరు 16 వరకు సాధారణ గడువు.. ఆలస్య రుసుముపు మరో మూడు విడతలు

అమరావతి: 2027 మార్చిలో నిర్వహించనున్న పదో తరగతి పబ్లిక్ పరీక్షల ఫీజు చెల్లింపుల షెడ్యూల్ విడుదలైంది. **అక్టోబరు 30 నుంచి నవంబరు 16 వరకు రూ.125** పరీక్ష ఫీజును ఆలస్య రుసుము లేకుండా చెల్లించవచ్చు, నిర్ణీత గడువు దాటిన విద్యార్థుల కోసం మరో మూడు విడతల్లో అవకాశం కల్పించారు.

వివరాలు	తేదీలు	చెల్లించవలసిన ఫీజు
సాధారణ గడువు	అక్టోబరు 30 – నవంబరు 16	రూ.125
రూ.50 అలస్య రుసుము	నవంబరు 18 – డిసెంబరు 1	రూ.125 + 50
రూ.200 అలస్య రుసుము	డిసెంబరు 3 – 14	రూ.125 + 200
రూ.500 అలస్య రుసుము	డిసెంబరు 16 – 28	రూ.125 + 500



అర్హులకు ఫీజు మినహాయింపు



- ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాలకు చెందిన అర్హులైన విద్యార్థులకు నిబంధనల ప్రకారం ఫీజు మినహాయింపు.
- పట్టణ ప్రాంతాల్లో కుటుంబ వార్షిక ఆదాయం రూ.24 వేలలోపు,
- గ్రామీణ ప్రాంతాల్లో **రూ.20** వేలలోపు ఉన్న విద్యార్థులు ఆదాయ ధువపత్రాన్ని సమర్పించాలి.
- పాఠశాలల ప్రధానోపాధ్యాయులు బోర్డు అధికారిక వెబ్‌సైట్ ద్వారా ఫీజు చెల్లింపులు పూర్తి చేయాలి.
- విద్యార్థులు చివరి తేదీ వరకు వేచి చూకుండా ముందుగానే ఫీజు చెల్లించాలని అధికారులు సూచిస్తున్నారు.

3 జస్ట్ రిజిస్ట్రేషన్‌తోనే ఇంటర్న్‌షిప్ అవకాశం తెలుసుకోండి!

గ్రామీణ విద్యార్థులకూ డిజిటల్ వేదిక.. నైపుణ్యాల పెంపునకు ఏఐసీటీటీ పోర్టల్

న్యూఢిల్లీ: ఉన్నత విద్య అభ్యసిస్తున్న విద్యార్థులకు చదువుతో పాటు ప్రాయోగిక పరిజ్ఞానం, వృత్తిపరమైన నైపుణ్యాలు ఎంతో అవసరం. ప్రత్యేకంగా ఇంజనీరింగ్, సాంకేతిక విద్యా చదవే విద్యార్థులకు ఇంటర్న్‌షిప్ భవిష్యత్తులో ఉద్యోగ అవకాశాలను అందిపుచ్చుకునేందుకు ఉపయోగపడుతుంది. ఈ నల్లడితలో అఖిల భారత సాంకేతిక విద్యా మండలి (ఏఐసీటీఈ) ఆధ్వర్యంలోని నేషనల్ ఇంటర్న్‌షిప్ పోర్టల్ విద్యార్థులకు ఉపయోగకరంగా నిలుస్తోంది.



నైపుణ్యాలు పెంచుకునే అవకాశం

- అర్హతకు అనుగుణంగా అవకాశాల అన్వేషణ
- కంప్యూటర్ సైన్స్, బిటీ, డేటా అనలిటిక్స్, ఎలక్ట్రానిక్స్ తదితర రంగాలు
- కొన్ని ఇంటర్న్‌షిప్‌లకు స్టైపెండ్ అవకాశం
- టీమ్‌వర్క్, కమ్యూనికేషన్, సమస్యల పరిష్కారం నైపుణ్యాల పెంపు
- ప్రొఫైల్ పూర్తి చేసి సరిపోయే అవకాశాలకు దరఖాస్తు చేయాలి
- సమోదు చేయడం వల్ల ఇంటర్న్‌షిప్ భ్వాయం కాదు, ఎంపిక నిబంధనలను పరిశీలించాలి
- తాజా అవకాశాల వివరాల కోసం అధికారిక వెబ్‌సైట్‌ను చూడాలి.

AICTE | NATIONAL INTERNSHIP PORTAL

SKILLS | OPPORTUNITIES | EXPERIENCE | BETTER CAREER